మీ గళం.. మా కలం..!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక
రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :243 ఎడిటర్: గౌడిశాల సోమయ్య శనివారం 01-02-2025 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## భారతదేశాన్ని గ్లోబల్ పవర్‌హౌస్‌గా మార్చడమే లక్ష్యం:



పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో రైతులు, సైనికులు, సైన్స్‌తో పాటు పరిశోధనలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ పవర్ హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. దేశంలోని విద్యా సంస్థల్లో పరిశోధనలను ప్రోత్సహించేందుకు 50 వేల కోట్ల రూపాయల వ్యయంతో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించాము. మధ్యతరగతి గృహాలు, గిరిజన సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, అలాగే చిన్న వ్యాపారులకు 2లో

## వికసిత్ భారత్ 2047 సంకల్పంతో పనిచేయాలి.



పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై పూర్తిస్థాయి చర్చ జరగాలని.. ప్రతిపక్షాలు చర్చకు సహకరిస్తాయని ఆశిస్తున్నానంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కరుణ ఎప్పుడూ ఉండాలన్నారు. లక్ష్మీదేవి మనకు సిద్ధి, బుద్ధిని ప్రసాదిస్తుందన్నారు. 2లో

## ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారంనాడు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ సమర్పణకు ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీ కావడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను ను ఆర్థిక మంత్రి శుక్రవారంనాడు ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు, రాబోయే కేంద్ర బడ్జెట్ అంచనాలను ఆర్థిక సర్వే హైలైట్ చేసింది. 2026 ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి రేటు 6.3 నుంచి 6.8 శాతం వరకూ ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది.

## బీజేపీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు పెడతా..



హైదరాబాద్: గద్దర్‌తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ(శుక్రవారం) రవీంద్ర భారతిలో గద్దర్ 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. గద్దర్ తనను ఎప్పుడూ ప్రోత్సహించేవారని చెప్పారు. సమాజమే తన కుటుంబంగా భావించారని.. ఒంటరి అనే భావన తనకు వచ్చినప్పుడల్లా.. గద్దర్ దగ్గరకు వెళ్లేవాడినని గుర్తుచేసుకున్నారు. 'నీ బాధ్యత నెరవేర్చు.. ప్రజలకు నీకు అవకాశం ఇస్తారు' అని గద్దర్ అనేవారని చెప్పారు. కుటుంబం కంటే సమాజ శ్రేయస్సుకే గద్దర్ నిత్యం కృషిచేసేవారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గద్దర్ చెప్పినట్లే తన బాధ్యత నెరవేర్చాను.. ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. సమాజానికి స్ఫూర్తినిచ్చేలా గద్దర్ అవార్డు ఉండాలని భావించామన్నారు. గద్దర్ పేరిట అవార్డు ఇవ్వడమంటే.. ఏటా ఆయనను స్మరించుకోవడమేనని చెప్పారు. గద్దర్ అవార్డుల బాధ్యతను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు అప్పగించామని అన్నారు. గద్దర్ మృతదేహాన్ని తీసుకెళ్తే.. గత కేసీఆర్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియానికి తాళం వేసిందని మండిపడ్డారు. గద్దరన్న చివరిచూపు ప్రజలందరికీ దక్కాలని ఎల్బీ స్టేడియానికి తీసుకొచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గద్దర్ చివరి శ్వాస వరకూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించారని అన్నారు. పద్మ అవార్డులు ఇవ్వాలని ఐదుగురి పేర్లు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశామని గుర్తుచేశారు. గద్దర్, గోరటి 2లో

## గర్జించిన కేసీఆర్.. కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు



ఎర్రవెల్లి వ్యవసాయక్షేత్రంలో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో భేటీ అయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కోహీర్, జహీరాబాద్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల నేతలు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి హరీష్‌రావు అందరు నేతలను కేసీఆర్‌కు పరిచయం చేశారు. తర్వాత..
ప్రభుత్వ పథకాల అమలు లోపాలు, కాంగ్రెస్ ప్రభుత్వ ఫెయిల్యూర్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు కేసీఆర్. ఈ సందర్భంగా ఆయన చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. రాష్ట్రంలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదన్నారు. ప్రస్తుతం పథకాలన్నీ గంగలో కలిశాయన్నారు. భూముల ధరలు అమాంతం పడిపోయాయన్నారు. మళ్లీ కరెంట్ కోతలు, నీళ్ల కరువు వచ్చిందని వ్యాఖ్యానించారు. గురుకులాల్లో అన్ని సమస్యలే కనిపిస్తున్నాయన్నారు. ఇన్ని రోజులు నేను మౌనంగా ఉన్నా.. గంభీరంగా చూస్తున్నా.. తెలంగాణ శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకి చూపించి మెడలు వంచుతామన్నారు కేసీఆర్. తాము ప్రభుత్వంలో ఉన్నప్పుడు కరోనా వచ్చినా రైతుబంధు ఆపలేదన్నారు. అలానే రైతుబీమా ద్వారా ఎంతోమంది అన్నదాతలకు మేలు జరిగిందన్నారు. ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ వాళ్లు గుణపాఠం చెప్పారని.. బీఆర్ఎస్ నేతలతో మీటింగ్‌లో కేసీఆర్ చెప్పుకొచ్చారు. తాను చెప్పినా వినలేదని.. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారని వ్యాఖ్యానించారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు టెండర్లు ఎందుకు పిలవరు.. వాటిని అడ్డుకోవడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని %దీ=ా% క్యాడర్‌కు కేసీఆర్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరిలో బహిరంగా సభ పెట్టబోతున్నట్లు చెప్పారు.

## క్షేత్రస్థాయి ప్రక్షాళన షురూ..!



తెలంగాణలో పాతుకుపోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. జిల్లా అధ్యక్షుల ఎంపికకు అంతా రెడీ చేసుకుంది. ఇక అభ్యర్థులు నామినేషన్లు వేస్తే.. లిస్టు ప్రకటించడమే తరువాయి..! ఈ నేపథ్యంలో తమకు నచ్చిన వారిని జిల్లా అధ్యక్షులుగా చేయడానికి కొందరు ముఖ్యనేతలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. జిల్లాల లిస్టు వచ్చిన పది రోజుల్లోనే రాష్ట్ర అధ్యక్షుడి పేరు కూడా వస్తుందని కమలం పార్టీ నేతలంటున్నారు. మొత్తానికి తెలంగాణ బీజేపీ క్షేత్రస్థాయి ప్రక్షాళన షురూ అయ్యింది. ముందుగా జిల్లాలు, మండలాలపై నజర్ వేసింది. త్వరలోనే ప్రతీ జిల్లాకు అధ్యక్షుల ఎంపిక జరగబోతోంది. సంక్రాంతికే అనుకున్నా.. వాయిదా పడుతూ వస్తున్న ఈ ప్రక్రియకు అధినాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శనివారం(ఫిబ్రవరి 1) నామినేషన్లను స్వీకరించరున్నారు. దాదాపు 27 జిల్లాలకు జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను అధిష్టానం పూర్తి చేయగా.. వారి నుంచి నామినేషన్లు తీసుకుని లిస్టును ప్రకటించడమే మిగిలి ఉంది.
తెలంగాణలో 38 జిల్లాలు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా జిల్లాల అధ్యక్షులు ఎంపిక పూర్తి అయితేనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో 20కి పైగా జిల్లాల అధ్యక్షులు ఎంపిక పూర్తి చేయాలని చాలా రోజుల నుంచి కమలం పార్టీ అధినాయకత్వం ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో 27 జిల్లాల అధ్యక్షులపై నేతలు ఏకాభిప్రాయానికి రావడంతో వారి ఎంపిక ప్రక్రియకు లైన్ క్లియర్ అయింది. సంస్థాగతంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టేందుకు రెడీ అవుతోంది బీజేపీ. అందుకే త్వరగా పార్టీ నేతలకు ఎన్నుకునే ప్రక్రియ చేపట్టాలని చూస్తోంది. జనవరి నెలలోనే జిల్లా అధ్యక్షులు ఎంపికలతో పాటు రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక కూడా పూర్తి చేయాలని భావించింది. కానీ కొన్ని జిల్లాల అధ్యక్షుల ఎంపికలో సమన్వయం లేకపోవడం, పైరవీలు పెరగడంతో ఆ ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ జిల్లాలతో

## ప్రతిపక్ష నేత ఇలాగేనా ఉండేది.. కేసీఆర్‌పై మంత్రి పొంగులేటి ధ్వజం



హైదరాబాద్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రేవంత్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నామని అన్నారు. ఇంకా ఫామ్ హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. లేదా అసెంబ్లీకి వస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీకి రాకుండా ఎక్కడికి పోతాడో చూద్దామని అన్నారు. అసెంబ్లీకి వస్తే అప్పుడు మాట్లాడతామని అన్నారు. ఇవాళ( శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి 2లో

## దమ్ముంటే అక్కడికి రా.. నువ్వో నేనో చూసుకుందాం..



షాద్‌నగర్, జనవరి31: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం షాద్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. ధనిక రాష్ట్రమంటూ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చావంటూ 2లో

## భారతదేశాన్ని గ్లోబల్ పవర్‌హౌస్‌గా మార్చడమే లక్ష్యం:

సైతం రుణాలను రెట్టింపు చెసినట్లు చెప్పారు.మహాకుంభ్‌లో ఉత్సవం జరుగుతోందని, మౌని అమావాస్య నాడు జరిగిన ప్రమాదం పట్ల నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్నానని అన్నారు. భారతదేశంలో నిర్మించిన గగన్‌యాన్‌లో భారతీయ పౌరుడు అంతరిక్షంలోకి వెళ్ళే రోజు ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. కొన్ని రోజుల క్రితం స్పేస్ డాకింగ్‌లో విజయం సాధించడం వల్ల భారతదేశం తన స్వంత స్పేస్ స్టేషన్‌ను కలిగి ఉండటానికి మార్గం మరింత సులభతరం చేసిందన్నారు.

దేశంలో మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందన్నారు. విద్యకు ఎవ్వరు కూడా దూరంగా ఉండకూదనే ఉద్దేశంతో మాతృభాషలో విద్యకు అవకాశాలు అందిస్తున్నామన్నారు. 13 భారతీయ భాషల్లో వివిధ రిక్రూట్‌మెంట్ పరీక్షలను నిర్వహించడం ద్వారా భాష సంబంధిత అడ్డంకులు తొలగుతాయని భావించామని, అందుకే భాషా పరంగా ప్రాముఖ్యత ఇచ్చామన్నారు రాష్ట్రపతి ముర్ము. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.

## బీజేపీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు పెడతా..

వెంకన్న, చుక్కా రామయ్య, అందెశ్రీ, జయధీర్ తిరుమలరావు పద్మ అవార్డులు ఇవ్వాలని ప్రతిపాదించామని చెప్పారు. పక్క రాష్ట్రానికి ఐదు అవార్డులు ఇచ్చారని.. వాళ్లకంటే తాము ప్రతిపాదించినవాళ్లు తక్కువా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గద్దరన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీజేపీ ఆఫీస్ ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు పెడతామని సంచలన వ్యాఖ్యలు చేశారు. గద్దర్‌కు వ్యతిరేకంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. గద్దర్‌ను అవమానిస్తే తగిన శాస్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

## ప్రతిపక్ష నేత ఇలాగేనా ఉండేది.. కేసీఆర్‌పై మంత్రి పొంగులేటి ధ్వజం

శ్రీనివాసరెడ్డి చిట్‌చాట్ చేశారు. 13 నెలల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని అంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలని చెప్పారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్. ఆది శ్రీనివాస్



హనుమకొండ జనవరి 31 నమస్తే హైదరాబాద్
వరంగల్ జిల్లాలోని భద్రకాళి అమ్మవారిని శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారుఅనంతరం రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది. వెంకట్ రాంరెడ్డి



నమస్తే హైదరాబాద్ : మోటకొండూరు గ్రామం ముత్తిరెడ్డిగూడెం ఏ.కె.ఆర్ కన్వెన్షన్ లో ముద్దం లావణ్య నాగరాజు గౌడ్ కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు కావ్య నరేష్ గౌడ్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి వారితోపాటు ఈ కార్యక్రమంలో రోషి రెడ్డి నర్సిరెడ్డి బుగ్గ రెడ్డి వెంకట్ రెడ్డి బషూర్ జనార్దన్ రెడ్డి బాలకృష్ణా రెడ్డి సుదర్శన్ రెడ్డి లింగస్వామి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2047 సంకల్పంతో పనిచేయాలి.

మూడోసారి ప్రజలు కి పట్టం కట్టారని.. లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఇన్నోవేషన్, ఇంక్లూషన్, ఇన్వెస్ట్‌మెంట్ ఫార్ములాతో ముందుకెళ్తున్నామని.. తెలిపారు.ఈ సెషన్‌లో చారిత్రక బిల్లులు ప్రవేశపెడుతున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో విశ్వాసం నింపుతుంది.. వృద్ధికి ఊతమిస్తుందంటూ పేర్కొన్నారు. బడ్జెట్‌లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వికసిత్ భారత్ 2047 సంకల్పంతో పనిచేయాలి.. ప్రతి సెషన్‌కి ముందు కొన్ని విదేశీశక్తులు కుట్రలు చేయడం చూస్తున్నామంటూ ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు..

బడ్జెట్ సెషన్‌లో పలు చారిత్రక బిల్లులపై చర్చిస్తామని ప్రధాని మోదీ తెలిపారు. దేశాన్ని బలోపేతం చేసే చట్టాలను సభలో తయారు చేస్తామన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ విశ్వాసాన్ని ఈ బడ్జెట్ పెంచుతుందని.. సంస్కరణలు, పనితీరు, పరివర్తనపై తాను దృష్టి సారిస్తానని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ సంకల్పానికి ఈ బడ్జెట్ కొత్త శక్తిని ఇస్తుంది. ప్రజలు మూడోసారి బాధ్యతలు ఇచ్చారని.. మిషన్ మోడ్‌లో దేశ సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తామని తెలిపారు.

# క్షేత్రస్థాయి ప్రక్షాళన షురూ..!

పాటు హైదరాబాదు రంగారెడ్డి జిల్లాల్లో తమ మనుషులనే జిల్లా అధ్యక్షులుగా చేయాలన్న పట్టుదలతో ముఖ్య నేతలు ఉండడంతో ఈ ప్రక్రియ ఆలస్యమైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందరితో సమన్వయం చేసుకుని బిజెపి రాష్ట్ర ఇంచార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాబితాను అధిష్టానానికి పంపడంతో అందులోని పేర్లను బీజేపీ అధిష్టానం క్లియర్ చేసినట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో శుక్రవారం రిటర్నింగ్ అధికారులతో సునీల్ భన్సల్, కిషన్ రెడ్డి, అరవింద్ మీనన్, అభయ్ పార్టీ జిల్లాల నేతలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో జిల్లా అధ్యక్షుల ఎంపికకు లైన్ క్లియర్ చేస్తూ.. శనివారం నామినేషన్లు తీసుకోవాలని, ఆదివారం జిల్లా అధ్యక్షుల ప్రకటన చేయాలని సూచించారు. తొలుత రాష్ట్ర నేతలు ఒక్కో జిల్లాకు ముగ్గురు పేర్ల చొప్పున జాబితాను పంపగా అందులోంచి ఒక్కొక్కరి పేరును అధిష్టానం సెలెక్ట్ చేసి తిరిగి పంపితే వారి దగ్గర నుంచి నామినేషన్లను శనివారం తీసుకొనన్నారు. మిగిలిన జిల్లాల అధ్యక్షులకు కొత్త రాష్ట్ర అధ్యక్షుడు వచ్చిన తర్వాత ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

# దమ్ముంటే అక్కడికి రా.. నువ్వో నేనో చూసుకుందాం..

కేసీఆర్‌పై ఆయన నిప్పులు చెరిగారు. దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రా.. అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రుణమాఫీ చేయలేదంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారని.. ఆయన అసెంబ్లీకి వస్తే అందుకు సంబంధించిన లెక్కలు సైతం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు

## ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దరన్న జయంతి వేడుకలు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 31:
తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దరన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, సర్గం మల్లయ్యలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన కాళ్లకు గజ్జెలు కట్టుకొని ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసి అహర్నిశలు కృషి చేశారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రభుత్వం అధికారికంగా గద్దరన్న జయంతి వేడుకలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు



ఎనగందుల సంజీవ, గుడిపాటి కిరణ్, రామ్మూర్తి, చంద్రయ్య, మట్టపల్లి లింగయ్య, కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో యువతకి మత్తు పదార్ధాలపై అవగాహన



ధర్మసాగర్ జనవరి 31 నమస్తే హైదరాబాద్
జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:30 గంటల వరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ విఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజ్ లో యువత గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్ధాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్తు, చదువు యొుక్క ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని,మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు

ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ ఎస్సై జానీపాష , కాలేజ్ ప్రిన్స్ పాల్ ఎల్లయ్య హెడ్ కానిస్టేబుల్ మోహన్ అధ్యాపక బృందం,పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కాలేజ్ యాజమాన్యం మరియు కళాబృందం ఇంచార్జి డబ్ల్యూ ఏ ఎస్ ఐ నాగమణి సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, కాలేజ్ స్టూడెంట్స్ మరియు మొత్తం 200 మంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సోనియా గాంధీ వ్యాఖ్యలు ఆదివాసి గిరిజన సమాజానికి అవమానం భారత రాష్ట్రపతి ద్రౌపతి ని ఓల్డ్ పూర్ లేడీ అని అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ మొదటినుంచి కూడా గిరిజన ఆదివాసి వ్యతిరేక పార్టీ అని గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి మొదటినుంచి కూడా ఇష్టం లేదుభారత మొదటి మహిళా ఒక రాష్ట్ర బతికి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు రాష్ట్రపతి ఎలక్షన్స్ లో కూడా ఒక ఆదివాసి మహిళ పోటీ చేసినప్పుడు ఓడిపోతాం అని తెలిసి కూడా పోటీలో దింపి ఆదివాసి సమాజానికి అవమానించడం జరిగింది ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉ ండడం కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీకి ఇష్టం లేదు వెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది

# వేల గొంతుకలు లక్ష డప్పులు సభకు భారీ ఎత్తున తరలి రావాలి



**మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహ**

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతుకలు లక్ష డప్పులు సభకు భారీ ఎత్తున విచ్చేసి ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహ ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకుడు జీడి ఎల్లయ్య, సులుగురు మహేష్. పడమటింటి కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి సీనియర్ సిటిజన్ సమావేశం

**ఘట్కేసర్ జనవరి 31 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గురుకుల కళాశాలలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సీనియర్ సిటిజన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వయోధికులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. దేశవ్యాప్తంగా నలభై లక్షల పైగా రిటైర్డ్ ఉద్యోగులు వయోధికులు ఉన్నారని, రాష్ట్రంలో వయోధికులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఉన్నప్పటికీ ఆ శాఖ సంక్షేమం కోసం ఎలాంటి బడ్జెట్ కేటాయించకపోవడం దారుణం అని అన్నారు. సీనియర్ సిటిజన్స్ కు ఆర్టీసీ బస్సులు, ఉచిత ప్రయాణం, ఉచిత వైద్యంతో పాటు, వయోధికుల భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. రెండు మూడు సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి మా డిమాండ్లు తీసుకెళ్లిన



పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే మార్చ్ 10న నగరంలో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా ప్రమోషన్ పొందుకున్న వెంకటరాములుకు సన్మానం



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 31)**
నూతన ఎస్సైగా ప్రమోషన్ పొంది బదిలీపై నల్గొండకు వెళుతున్న వెంకటరాములును నాగారం ఎస్సై ఎం.ఐలయ్య తన సిబ్బందితో కలిసి నాగారం పోలీస్ స్టేషన్లో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం పోలీస్ స్టేషన్లో గత కొంతకాలంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించి ఇటీవల నూతనంగా ఎస్సై ప్రమోషన్ పొందుకున్నారని అందుకు అభినందనలు తెలియజేశారు. విధి నిర్వహణలో నిబద్ధతతో విదులు నిర్వహించాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.వెంకటరాములు కు ఎస్సై ప్రమోషన్ పొందుకోవడం పట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఐ వెంకట రాములు మాట్లాడుతూ ఇంతకాలం నాగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడానికి నాకు సహకరించిన తోటి ఉద్యోగస్తులకు, ఎస్సై ఐలయ్యకు అలాగే మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేస్తానని హామీ

## శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**నమస్తే హైదరాబాద్ :** వికారాబాద్ మండలంలో శుక్రవారం 8 కోట్ల 43 లక్షల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గ్రావించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 80 లక్షల వ్యయంతో దన్నారం నుండి కామారెడ్డిగూడ బిటి రోడ్డు శంకుస్థాపన, కామారెడ్డి గూడలో 13 లక్షలతో సీసీ రోడ్డు, పీరంపల్లిలో 25 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభం, కొటాలగూడెం 40 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం మరియు 195 లక్షలతో పిడబ్లుడి రోడ్డు నుండి కోటలగూడ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 450 లక్షలతో కొత్తగూడ నుండి లాల్ సింగ్ తండా బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 35 లక్షలతో చేపట్టిన సిద్దులూర్ సీసీ రోడ్డు ప్రారంభం, మురుగు కాలువల నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో సభాపతి మాట్లాడుతూ... ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ.. ప్రజలకు సేవ చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తానని స్పీకర్ అన్నారు. పీరంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన స్పీకర్ చేతుల మీదుగా తమ్మలి సత్యనారాయణ ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను పాఠశాలకు అందజేశారు.



ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, ప్రత్యేక అధికారులు ప్రసన్నలక్ష్మి, కల్పన, పంచాయతీ కార్యదర్శులు రుక్మిణి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలి.


## మేడిపల్లి ఎస్సై ఉదయభాస్కర్



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) జనవరి 31**: ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని మేడిపల్లి ఎస్సై ఉదయభాస్కర్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయటం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, నిరంతంర అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలు నడపటం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందని చెప్పారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి నిబంధనలను పాటించాలన్నారు. డిపో మేనేజర్ కే కవిత మాట్లాడుతూ డ్రైవర్లు మానసిక ప్రశాంతతతో విధులు నిర్వర్తించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మద్య సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వాహనాలలో ప్రయాణించే అందరి ప్రాణాలు డ్రైవర్ల చేతులలో ఉంటాయని, అలాంటి డ్రైవర్ నిరంతరం అప్రమత్తత, బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బిళ్ల యాదవ రెడ్డి నీ పరమర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిళ్ల యాదవ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు హన్మకొండ ప్రముఖ ప్రవేట్ హాస్పిటల్ లో శాస్త్ర చికిత్స జరుగగా హాస్పిటల్ కు వచ్చి వారిని పరామర్శించి ఆరోగ్య యోగాక్షేమాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలి తెలియజేసిన మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి,మండల పార్టీ యువజన చింత పరుశరాములు,తదితరులు పాల్గొన్నారు



# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జనవరి 31(నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (01.02.25) నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1100 నుండి 1130 వరకు పోచారం విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పోచారం విలేజ్, డాక్టర్స్ కాలనీ, విజయసాయి ఎంక్లేవ్, 1200 నుంచి 1230 రేణుక ఎల్లమ్మ, మత్త విలేజ్, సాయి శ్రీ గార్డెన్, వెంకటేశ్వరా కాలనీ, కురంల గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామపంచాయతీ, తెనుగూడం గ్రామపంచాయతీ. 1300 నుంచి 1330 వరకు వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడా, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో కుంకుమార్చన..

**నమస్తే హైదరాబాద్ :**
వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో ఈరోజు 31 జనవరి 2025 వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన పూజారి శ్రీ నరేంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమము దిగ్విజయంగా జరిగినది. ఇట్టి పూజ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య, సెక్రటరీ సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ కొడతాల కరుణాసాగర్, జోన్ చైర్మన్ పోకల సోమన్న ,వైస్ ప్రెసిడెంట్ పద్మాల ప్రభాకర్ మరియు సభ్యులు మిత్తింటి భాస్కర్ .వాసవి వనిత మహిళలు పాల్గొని అమ్మ వారి కుంకుమ పూజ, అష్టోత్తరం మరియు మంగళ హారతి ఇచ్చి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, వాసవి మహిళలకు క్లబ్ తరఫున చీరలు మరియు తాంబూలం పంపిణీ చేయడం జరిగినది.

# ఒకప్పుడు స్మితా సబర్వాల్ దగ్గర ఉద్యోగం.

పై ఫొటోలో హీరోలా పోజులిస్తోన్న కుర్రాడిని గుర్తు పట్టారా? హీరో కాకపోయినా అతను ఇప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో బాగా ఫేమస్. తన కామెడీ పంచులు, ప్రాసలతో తెలుగు ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్విస్తున్నాడు. తెలంగాణలోని ఓ పల్లెటూరుకు చెందిన ఈ పిల్లగాడు చిన్నప్పటి నుంచే హరికథలు, బుర్రకథలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. మిమిక్రీ కూడా నేర్చుకున్నాడు. పలు టీవీ షోల్లో కూడా పాల్గొని సత్తా చాటాడు. సినిమా ఛాన్సుల కోసం కాళ్లరిగేలా తిరిగాడు. కానీ అదృష్టం దక్కలేదు. అందుకే మళ్లీ ఉద్యోగం బాట పట్టాడు. ప్రముఖ ఐఏఎస్ స్మితా సబర్వాల్ దగ్గర కొంత కాలం పాటు పని చేశాడు. అయితే నటనపై ఆసక్తితో ఉద్యోగం చేయలేకపోయాడు. దీంతో జాబ్ కు రాజీనామా చేసి దుబాయ్ వెళ్లి పోయాడు. అక్కడ రేడియో జాకీగా చేరాడు. తన ప్రోగ్రాంకు మంచి స్పందన రావడంతో మళ్లీ హైదరాబాద్ కు వచ్చేశాడు. ఆ తర్వాత జబర్దస్త్ లో స్టార్ కమెడియన్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆపై సినిమాల్లోకి అడుగు పెట్టాడు. స్టార్ హీరోల సినిమాల్లో నటించి స్టార్ కమెడియన్ గా ఎదిగాడు. తెలంగాణ యాసలో ఈ కమెడియన్ చెప్పే డైలాగులకు చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. 'తీస్కోలే రొండు లచ్చల కట్నం', 'ఒక రెండు నిమిషాలు ఆగుతావా' వంటి తన దైన ట్రేడ్ మార్క్ డైలాగులతో టాలీవుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడీ ట్యాలెంటెడ్ యాక్టర్. తన కామెడీతో సిల్వర్ స్క్రీన్ పై రచ్చ రచ్చ చేసే అతను మరెవరో కాదు జబర్దస్త్ ఫేమ్ రచ్చ రవి. ఇది అతని చిన్ననాటి ఫొటో.జబర్దస్త్ షోతో మంచిగుర్తింపు తెచ్చుకున్నాడు రచ్చ రవి. అదే సమయంలో సినిమాల్లో కమెడియన్ గా, సహాయక నటుడి పాత్రలు పోషించి అందరి మన్ననలు అందుకున్నాడు. శతమానం భవతి, గద్దల కొండ గణేశ్, ఎఫ్2, సరిలేరు నీకెవ్వరు, నారప్ప, బలగం, వాల్తేరు వీరయ్య, భగవంత్ కేసరి, భీమా, ఓంభీమ్ బుష్, మ్యాడ్, పురుషోత్తముడు, భలే ఉన్నాడే, లగ్గం, ఉత్సవం, కథా కమామీషు తదితర చిత్రాల్లో రచ్చ రవి పోషించిన పాత్రలకు మంచి గుర్తింపు వచ్చింది.కాగా సినిమాల్లోకి రాక ముందు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉద్యోగానికి చేరాడు రచ్చ రవి. అక్కడ కొంత కాలం పాటు ప్రముఖ ఐఏఎస్ స్మితా సబర్వాల్ దగ్గర పని చేశాడు కూడా . అయితే నటనపై ఆసక్తితో మున్సిపల్ కార్పొరేషన్ లో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. సినిమాల్లోకి అడుగు పెట్టి తన ప్రతిభను నిరూపించుకున్నాడు.



## సినిమా



## స్పోర్ట్స్



# పాకిస్తాన్‌లో అడుగుపెట్టని రోహిత్ శర్మ.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఈసారి హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీ ప్రారంభం కావడానికి చాలా రోజుల సమయం లేదు. ఈ మెగా ఈవెంట్‌లో 8 టీమ్‌లు పాల్గొనబోతున్నాయి. దీని ప్రారంభం గురించి అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఇంతలో, %జీఅశీ౧ఎ% నుంచి ఒక కీలక వార్త వచ్చింది. దీని ప్రకారం ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కి ముందు ప్రారంభ వేడుక నిర్వహించడం లేదని తెలుస్తోంది.ఫిబ్రవరి 16న లాహోర్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఐసీసీ, పీసీబీ సంయుక్తంగా ఓపెనింగ్ వేడుకను నిర్వహించాలని యోచిస్తున్నాయని, పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ కూడా దీనికి ఆమోదం తెలిపారని కొన్ని మీడియా నివేదికలలో వినిపిస్తోంది.రోహిత్ శర్మ పాకిస్థాన్ వెళ్లాల్సిన అవసరం లేదు..

ఓపెనింగ్ వేడుకతో పాటు ట్రోఫీతో అన్ని జట్ల కెప్టెన్ల ఫొటోషూట్ కూడా రద్దు చేశారని తెలుస్తోంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లు తమ బిజీ షెడ్యూల్‌ల కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే పాకిస్థాన్ చేరుకోవడానికి నిరాకరించినందున ఈ నిర్ణయం తీసుకున్నారు. అన్ని జట్ల కెప్టెన్ల కోసం విలేకరుల సమావేశం కూడా ఉండదంట.ఈ ఈవెంట్‌ల రద్దుతో భారత అభిమానులు కొంత వరకు సంతోషిస్తున్నారు. ఎందుకంటే, ఇప్పుడు ఈ ఈవెంట్‌లలో పాల్గొనడానికి రోహిత్ శర్మ పాకిస్తాన్ వెళ్ళవలసిందిగా ఒత్తిడి ముగిసింది. అంతకుముందు కూడా పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు లేకపోలేదు.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పాల్గొనేందుకు ఇంగ్లండ్ జట్టు ఫిబ్రవరి 18న లాహోర్ చేరుకుంటుందని ఈ నివేదికలో పేర్కొంది. కాగా, ఆస్ట్రేలియా జట్టు ఫిబ్రవరి 19న పాకిస్థాన్‌లో అడుగుపెట్టనుంది. బంగ్లాదేశ్, భారత్ జట్టు ఫిబ్రవరి 15 న దుబాయ్ చేరుకోనుండగా, ఆఫ్ఘనిస్తాన్ ఫిబ్రవరి 12 న ఇస్లామాబాద్ చేరుకుంటుంది.

# తేగలతో మహిళలకు అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!



తేగల్లో విటమిన్ %దీ%, విటమిన్ %జ% అధికంగా ఉంటాయి. 100 గ్రాముల తేగల్లో 87 కిలో క్యాలరీలతో పాటు 77 గ్రాముల నీరు ఉంటుంది. ఇవి శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్, నరాల సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులను తగ్గించేందుకు ఇది సహాయపడుతుంది.గుండె ఆరోగ్యం

తేగల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆసిడ్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది గుండె జబ్బుల అవకాశాన్ని తగ్గిస్తుంది. అంతే కాకుండా.. ఇది శరీర కణాలను రక్షించడంతో పాటు శరీర అవయవాలకు రక్షణ కల్పిస్తుంది.

డయాబెటీస్ వారు తినొచ్చా..?

తేగల్లో అధికంగా ఫైబర్ ఉండటం వల్ల రక్తంలో షుగర్ స్థాయిని నియంత్రించేందుకు సహాయపడుతుంది. దీని వల్ల మధుమేహ రోగులు దీనిని తినొచ్చు. అయితే దీనిలోని కొన్ని పోషకాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతాయి. అందువల్ల డాక్టర్ల సలహాతో లిమిటెడ్ గా మాత్రమే తీసుకోవడం మంచిది.కడుపు ఆరోగ్యం

తేగల్లో అధిక ఫైబర్ ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు మంచిది. ఇది మలబద్ధకాన్ని తొలగించడంతో పాటు కడుపులో పేరుకునే పురుగులను నివారించగలదు. అలాగే రక్తంలో కొలెస్ట్రాల్ పెరగకుండా అదుపు చేస్తుంది.

ఎముకల ఆరోగ్యం

తేగల్లో కాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఎముకలకు, దంతాలకు బలాన్ని అందిస్తుంది. పిల్లలకు ఇది మేలైన ఆహారం. ఇది ఎముకల సమస్యలు, కండరాల నొప్పులను తగ్గించేందుకు సహాయపడుతుంది. దీనిలో మెగ్నీషియం కూడా ఉండటం వల్ల ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

మహిళలకు అద్భుత ప్రయోజనాలు తేగలను ఉడకబెట్టి మెత్తగా చేసి బెల్లం లేదా చక్కెరతో కలిపి తీసుకోవడం వల్ల గర్భాశయం బలంగా అవుతుంది. కొబ్బరి పాలతో కలిపి తీసుకుంటే ఇంకా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

నీరసంగా ఉండే మహిళలు తేగలను ఎండబెట్టి పొడి చేసి బెల్లం లేదా తాటి సిరప్‌తో కలిపి తీసుకుంటే శక్తి వస్తుంది.

ప్రసవం తర్వాత తేగలను తినడం వల్ల పోయిన పోషకాలు తిరిగి వస్తాయి. పైగా మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

తేగలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మహిళల్లో క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధించడంలో సహాయపడతాయి. ఇందులో విటమిన్ ఎ, అమైనో ఆమ్లాలు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. 40 ఏళ్లు పైబడిన మహిళలు తరచుగా ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. ఇది రుతుక్రమం ఆగిపోయే సంబంధిత ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. తేగలను ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి, సరైన రక్త ప్రసరణను నిర్ధారించడానికి, శరీరానికి ఆక్సిజన్ అందించడానికి సహాయపడుతుంది.

# స్కూటర్ల విభాగంలో వీటికివే సాటి

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హీరో నుంచి జూమ్ 160 పేరుతో కొత్త స్కూటర్ విడుదలైంది. ఇదే విభాగంలో యమహా ఏరోక్స్ 155 స్కూటర్ కూడా మార్కెట్ లో అందుబాటులో ఉంది. ఈ రెండు స్కూటర్ల మధ్య తేడాలు, ధర, ఇతర వివరాలను తెలుసుకుందాం. సాధారంగా దేశంలో విక్రయిస్తున్న స్కూటర్ల ఇంజిన్ సామర్థ్యం 125 సీసీకి మించి ఉండదు. విదేశీ ఓఈఎంల నుంచి మాత్రమే ఖరీదైన మ్యాక్సీ స్కూటర్లు విడుదలయ్యాయి. 2021లో యమహా ఏరోక్స్ ను 155 సీసీతో మార్కెట్ లోకి తీసుకువచ్చారు. ఇది మినహా ఇప్పటి వరకూ అంత ఇంజిన్ సామర్థ్యంతో ఏ స్కూటర్ విడుదల కాలేదు. తాజాగా హీరో జూమ్ 160 సీసీ ఇంజిన్ తో కస్టమర్ల ముందుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పోలో దీన్ని ప్రదర్శించారు. ఈ స్కూటర్ 110, 125 మోడళ్లలోనూ అందుబాటులో ఉంది.ధర వివరాలు

హీరో జూమ్ 160 స్కూటర్ ధర రూ.1.48 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.

యమహా ఏరోక్స్ ధర రూ.1.49 లక్షల నుంచి రూ.1.53 లక్షల మధ్య ఉంది. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు.

ఇంజిన్ సామర్థ్యంహీరో జూమ్ 160 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ తో వస్తోంది. దీని నుంచి 8000 ఆర్పీఎం వద్ద 14.20 బీహెచ్పీ గరిష్ట శక్తి, 6500 ఆర్పీఎం వద్ద 14 ఎన్ ఎం టార్కును విడుదల అవుతుంది.

యమహా ఏరోక్స్ లో 155 సీసీ లిక్విడ్ కూల్డ్ , సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఈ ఇంజిన్ నుంచి 8000 ఆర్పీఎం వద్ద 14.49 బీహెచ్పీ గరిష్ట శక్తి, 6500 ఆర్పీఎం వద్ద 13.9 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది.

ఇతర ప్రత్యేకతలు

హీరో జూమ్ స్కూటర్ సీటు ఎత్తు 787 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 155 ఎంఎం, వీల్ బేస్ 1,348 ఎంఎంగా ఉన్నాయి. ఫ్యూయల్ కెపాసిటీ 7 లీటర్లు, స్కూటర్ బరువు 142 కేజీలు.

యమమా ఏరోక్స్ స్కూటర్ సీటు ఎత్తు 790 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 145 ఎంఎం, వీల్ బేస్ 1,350 ఎంఎంగా ఉన్నాయి. దీని ఫ్యూయల్ కెపాసిటీ 5.5 లీటర్లు. ఈ స్కూటర్ బరువు 126 కేజీలు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..